మాట, కర్మ మూడింటిలో మహాన్. మహాన్ ఆత్మలు అంటే సంపన్న ఆత్మలు. నలువైపుల నాలుగు నదులూ కలిసినవి. కానీ అందరూ సర్వప్రాప్తి స్వరూపానికి అధికారులే కదా. నలుగురి మధ్యలో అయిదవ వారు డబల్ విదేశీయులు అయిదు నదుల యొక్క కలయిక. ఎక్కడ? మధువనం యొక్క ఒడ్డున. నదులు మరియు సాగరం యొక్క కలయిక మంచిది.సదా స్వరాజ్యాధికారులకి, స్వదర్శన చక్రధారులకి సదా ప్రసన్న చిత్తంగా ఉండేవారికి, సర్వఖజానాలతో నిండుగా ఉండే మహాన్ ఆత్మలకు, బికారీ స్థితి స్వప్నంలో కూడా సమాప్తి చేసేవారికి, దాత యొక్క సంపన్న పిల్లలకు అవినాశి బాప్‌దాదా యొక్క అమరభవ యొక్క సదా సంపన్న స్వరూపాలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం - సహజ ప్రాప్తి యొక్క యుగం ....... 29-12-83

సర్వ వరదానాల దాత మనోభిరాముడైన బాబా తన వరదాని పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు దయాహృదయుడు, మనోభిరాముడు బాబా తన విశాల హృదయం ఉంచుకునే వారు. ఎలాగైతే బాబా సదా విశాలహృదయులు. బేహద్ హృదయం గలవారు. అందువలనే సర్వుల మనస్సులను తీసుకునే మనోభిరాముడుగా అయ్యారు అలాగే పిల్లలు కూడా బేహద్ హృదయం, విశాల హృదయం, దాత హృదయం ఉంచుకుని సదా మానసిక సంతోషంతో పాటూ ప్రపంచాన్ని సంతోష పరుస్తున్నారు. అటువంటి అదృష్టవంతులైన ఆత్మలు. శ్రేష్టాత్మలు అయిన మీరే ప్రపంచానికి ఆధారం. మీరు మేల్కొని జాగృతిజ్యోతిగా అయినప్పుడు ప్రపంచంలోని వారు కూడా మేల్కొంటారు. మీరు నిద్రపోతే ప్రపంచం కూడా నిద్రపోతుంది. మీ యొక్క వృద్ధికళ ద్వారా సర్వాత్మలకి కళ్యాణం జరుగుతుంది. అందరికీ శక్తిననుసరించి సమయ ప్రమాణంగా ముక్తి మరియు జీవన్ముక్తి లభిస్తుంది. మీరు విశ్వంపై రాజ్యం చేస్తున్నప్పుడు సర్వాత్మలూ ముక్తి స్థితిలో ఉంటాయి. మూడు లోకాలలో మీరు రాజ్యం చేసే సమయంలో దు:ఖం, అశాంతి యొక్క నామరూపాలు ఉండవు. ఇలా సర్వాత్మలకి బాబా ద్వారా సుఖ, శాంతులను దానం ఇస్తున్నారు దాని ద్వారా చాలా సమయం ముక్తి యొక్క ఆశను పూర్తి చేసుకుంటారు. ఇలా సర్వాత్మలకి, విశ్వానికి శక్తిననుసరించి ప్రాప్తి చేయించే వారు సర్వప్రాప్తి స్వరూపులు కదా. ఎందుకంటే స్వయంగా సర్వప్రాప్తుల యొక్క దాత సర్వశక్తుల యొక్క విధాత, అవినాశి తండ్రికి పిల్లలుగా అయ్యారు. ఇటువంటి అధికారి ఆత్మలు సదా అధికారాన్ని జ్ఞాపకం ఉంచుకుంటూ శ్రేష్ట నషా మరియు సదా సంతోషం ఉంటుంది? బేహద్ హృదయం గలవారికి ఏ హద్దు యొక్క ప్రాప్తివైపు మనస్సు ఆకర్షితం అవ్వదు. సదా సహజప్రాప్తి యొక్క అనుభవీమూర్తిగా అయ్యారు లేక ఎక్కువ శ్రమ చేసిన తర్వాత కొంచెం ఫలం పొందుతున్నారు. వర్తమాన సమయం ప్రత్యక్షఫలం తినే సీజన్. ఒక శక్తిశాలి సంకల్పం లేదా కర్మ చేశారు అంటే ఆ ఒక్క బీజం ద్వారా కోట్లరెట్లు ఫలం పొందినట్లు. సీజన్ ఫలం అంటే సహజ ఫలాన్ని పొందుతున్నారా? ఫలం అనుభవం అవుతుందా లేక ఫలం వచ్చే ముందు మాయా పక్షి ఫలాన్ని సమాప్తి చేయటంలేదు కదా! ఇంత ధ్యాస ఉంటుందా! లేక శ్రమచేసి యోగంచేసి చదువుకుని శక్తిననుసరించి సేవ కూడా చేస్తూ ఎంత పొందాలి అనుకుంటున్నారో అంత పొందలేకపోతున్నారా!


Created by Universal Document Converter

సదా అవ్వాలిసిందే ఎందుకంటే ఒకటికి కోట్ల రెట్లు లభిస్తుంది. అంటే లెక్కలేనంత ఫలం లభించింది కదా! అయినా కానీ సదా ఉండటంలేదు. ఎంత కావాలో అంత ఉండటం లేదు. దానికి కారణం ఏమిటి? సంకల్పం, కర్మరూపి బీజం శక్తిశాలిగా ఉండటంలేదు. వాతావరణం భూమి శక్తిశాలిగా ఉండటంలేదు. భూమి మరియు బీజం సర్గిగా ఉంటే ఫలం కూడా వస్తుంది. కానీ నేను చేసాను అనే హద్దు యొక్క సంకల్పం వచ్చిందంటే కాయను తినేస్తున్నారు. మాయ యొక్క చిన్న చిన్న సమస్యలు, వాతావరణం, సాంగత్య దోషం. పరమతం లేదా మన్మతం వ్యర్ధ సంకల్పాల రూపీ పక్షి ఫలాన్ని తినేస్తుందా? అందువలనే ఫలం నుండి అంటే ప్రాప్తుల నుండి అనుభూతుల యొక్క ఖజానా నుండి వంచితం అయిపోతున్నారు. అటువంటి వంచిత ఆత్మలు ఎందుకు జరిగిందో తెలియదు అని అంటారు. అటువంటి వ్యర్థశ్రమ చేసేవారు కాదు కదా! సహజయోగులు కదా! సహజప్రాప్తి యొక్క సీజన్‌లో శ్రమ ఎందుకు చేస్తున్నారు. వారసత్వం ఉంది, వరదానం ఉంది, సీజన్ ఉంది, విశాల హృదయంగల దాత ఉన్నారు, విశాల మనస్సు ఉన్న భాగ్యవిధాత ఉన్నారు అయినా శ్రమ ఎందుకు చేస్తున్నారు? సదా హృదయ సింహాసనాధికారి పిల్లలకి శ్రమ ఉండదు. సంకల్పం చేయగానే సఫలత లభిస్తుంది. అటువంటి సిద్ధి స్వరూపులేనా! లేక శ్రమ చేసి చేసి అలసిపోతున్నారా శ్రమ చేయడానికి కారణం సోమరితనం మరియు నిర్లక్ష్యం. స్మృతి స్వరూపం యొక్క కోటలో ఉండటం లేదు లేక కోటలో ఉంటూ ఏదో ఒక శక్తి యొక్క బలహీనత అనే తలుపుని లేదా కిటికీని తెరుస్తున్నారు అందువలన మాయకి అవకాశం ఇస్తున్నారు. పరిశీలించుకోండి ఏ శక్తి లోపంగా ఉంది అంటే ఏ మార్గం తెరిచి ఉంది అని. సంకల్పంలో కూడా ధృఢత లేకపోతే కొద్దిగా మార్గం తెరిచి ఉన్నట్లే. అందువలన అంటున్నారు – నడుస్తున్నాము, నియమాల పాలన చేస్తున్నాము, శ్రీమతం పైనే నడుస్తున్నాము అని కానీ నెంబర్‌వన్ సంతోషం మరియు ధృడతలేదు. నియమాల పైన అయితే నడవలసిందే బ్రాహ్మణ పరివారం యొక్క మర్యాదలకి వశమయిపోయి ఏమనుకుంటారో అనే శ్రమతో లేదా భయంతో నియమాలు పాలన చేయటం లేదు కదా! ధృఢతకి గుర్తు – సఫలత; ఎక్కడ ధృఢత ఉంటుందో అక్కడ సఫలత రాకపోవటం అనేది జరగదు. సంకల్పంలో కూడా లేనిది ప్రాప్తించింది. అంటే సంకల్పంతో ప్రాప్తి ఎక్కువగా ఉంటుంది. వర్తమాన సమయం సహజ సర్వప్రాప్తుల యొక్క యుగం ద్వాపర కలియుగాలు శ్రమ చేసే యుగం. సంగమయుగం సహజ ప్రాప్తుల యొక్క యుగం. అందువలన సదా సహజయోగి భవ! అనే అధికారిగా మరియు వరదానిగా అవ్వండి. అర్థమైందా! మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యి ఇంకా శ్రమ చేస్తే మాస్టర్‌గా అయ్యి ఏమి చేసినట్లు? శ్రమ నుండి విడిపించేవారు, కష్టాన్ని సహజంగా చేసే బాబా లభించారు. అయినా శ్రమ ఎందుకు? భారం మోస్తున్నారు అందువలన శ్రమ చేస్తున్నారు. భారాన్ని వదలండి, తేలికగా అవ్వండి, ఫరిస్తాగా అయ్యి ఎగురుతూ ఉండండి.

ఈవిధంగా సదా మనస్సులో సంతోషంగా ఉండేవారికి సదా సహజ ఫలం యొక్క ప్రాప్తి స్వరూపులకి సదా వరదాత ద్వారా సఫలతని పొందే వరదానీలకు, వారసులు అయిన పిల్లలకు మనోభిరాముడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter